## వైద్య కళాశాల పనులు త్వరగా

# పూర్తిచేయాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- క్షేత్ర స్థాయిలో కళాశాల పనుల పురోగతి పరిశీలన

ఖమ్మం, ఏప్రిల్ 19-కెరటం న్యూస్ :

వైద్య కళాశాల ఏర్పాటు సంబంధ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.



కలెక్టర్ బుధవారం క్షేత్ర స్థాయిలో వైద్య కళాశాల పనుల పురోగతిని తనిఖీలు చేశారు. చేపట్టాల్సిన పనులు, పూర్తయిన పనులు, ఇంకనూ కావాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

గురువారం 20, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పొంగులేటి కుట్రలు సాగవు

## తన 5ఏళ్ల పదవీ కాలంలో జిల్లాకు ఏమీ చేయలే..

### పదికి పది సీట్లు గెలిచి అసెంబ్లీలో అడుగుపెడతం అని పగటికలలు కంటున్నరు : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



వనం నాగయ్య, కెరటం న్యూస్

చైతన్య వంతమైన ఖమ్మం జిల్లాలో పొంగులేటి కుట్రలు, కుయుక్తులు సాగవు, ప్రజలు సాగనివ్వరని ఎంపీ( రాజ్యసభ సభ్యులు) వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తన 5ఏళ్ల పదవీ కాలంలో జిల్లాకు ఏమీ చేయలేదని ఎంపీ రవిచంద్ర ద్వజమెత్తారు. ఆయన పగటి కలలు కల్లలు చేస్తూ పదికి పది సీట్లు గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టి తీరుతామని పొంగులేటిని ఉద్దేశించి అన్నారు. కేసీఆర్ ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటరు, గొప్పగా అభివృద్ధి చేశారని ఎంపీ రవిచంద్ర అన్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చెన్నూరులో బీఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పల్లెలకు 13జాతీయ అవార్డులు వచ్చాయి, మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ రాష్ట్రానికి ఒక్కటి కూడా రాలేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి దేశం తెలంగాణ, కేసీఆర్ వైపు చూస్తున్నదని అన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీలో పలువురు ప్రముఖులు బీఆర్ఎస్‌లో చేరుతున్నరని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే మిగతా 2లో..



## ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకానికి

# చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి స్థల కేటాయింపుపై సమావేశం

ఖమ్మం, ఏప్రిల్ 19-కెరటం న్యూస్ :

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకానికి అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ చాంబర్ లో అధికారులతో గోద్రెజ్ కంపెనీ చే ఏర్పాటు తలపెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కి స్థల కేటాయింపు పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లాభదాయకంగా ఆయిల్ పామ్ సాగుకు రైతులు మళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 11,551 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లు మిగతా 2లో..



# అద్భుతం-ఆశ్చర్యం-అమోఘం!

### ముస్లిం మత పెద్దలు తెలిపిన రంజాన్ విశిష్ఠతకు ఫిదా అయిన పొంగులేటి

- ముస్లిం సోదరులకు మాజీ ఎంపీ శ్రీనివాస రెడ్డి ఇఫ్తార్ ధావత్
- మూడు వేల మందికి పైగా హాజరు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రంజాన్ అంటే ఏమిటి?.. ఈ పండుగకు ఆ పేరు ఎలా వచ్చింది?.. రంజాన్ పర్వదిన విశేషాలేమిటి?.. ఉప వాస దీక్ష ఫలితమేంటి?.. సమాజ్ వెనుక దాగిదున్న పురా తన రహస్యం ఏమిటి ? ఇలా అనేక రకాలైన యక్ష ప్రశ్నల ను ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివా సరెడ్డి ఖమ్మం నియోజకవర్గానికి చెందిన ముస్లిం మత పెద్దలకు ప్రశ్నలు సంధించారు. దానికి జవాబులుగా ఆ ప్రశ్నలన్నింటికి మిగతా 2లో..





## సీఎంఆర్ బియ్యాన్ని ఏరోజుకు ఆరోజు

# స్వీకరించాలి

- మిల్లర్లకు ఇబ్బందుల్లేకుండా చూడాలి
- భారత ఆహార సంస్థ అధికారులకు కలెక్టర్ ఆదేశం

ఖమ్మం, ఏప్రిల్ 19-కెరటం న్యూస్ :

సీఎంఆర్ బియ్యాన్ని ఈరోజు కారోజు స్వీకరించి, మిల్లర్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని భారత ఆహార సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ స్థానిక భారత ఆహార సంస్థ గోడౌన్లను సందర్శించి, సీఎంఆర్ బియ్యం అన్ లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఒక్కో లారీ అన్ లోడ్ కి ఎంత మిగతా 2లో..



# పొంగులేటి కుట్రలు సాగవు

(మొదటిపేజీ తరువాయి..)

వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ మధులతో కలిసి అతిథిగా హాజరయ్యారు. సమ్మేళనంలో జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరి రావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉమా మహేశ్వరరావు, కల్లూరు జెడ్పీటీసీ అజయ్ బాబు,ఎంపీపీ బీరవల్లి రఘు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా తరలి వచ్చారు. మాజీ ఎంపీ పొంగులేటి కుట్రలు, కుయుక్తులు సాగవని, చైతన్యవంతులైన ఖమ్మం జిల్లా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనివ్వరని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ఎంపీగా 5ఏళ్ల పదవీ కాలంలో ఆయన జిల్లాకు,ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని,ఏమీ చేయలేదన్నారు.ఆయన పగటి కలలను కల్లలు చేస్తూ జిల్లాలోని పదికి పది సీట్లను ప్రజలు బీఆర్ఎస్ ను గెలిపించడం, సగర్వంగా అసెంబ్లీలో అడుగుపెట్టడం తథ్యమని రవిచంద్ర ధీమాగా చెప్పారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం చెన్నూరులో బుధవారం స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నాయకత్వాన బీఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ



సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమతమని, అందులో భాగంగానే పలు కార్యక్రమాలకు సొంతంగా పథక రచన చేసి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు.రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతిపథాన పరుగులు పెడుతున్నదని చెప్పారు.కేసీఆర్ సుపరిపాలనలో కరువు కాటకాల జాడే లేదని, పల్లెలు పాడిపంటలు,పచ్చదనంతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. మన పల్లెలకు నిన్న కాక మొన్న 13 జాతీయ అవార్డులు వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ,మొత్తం 46 అవార్డుల్లో ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ కు ఒక్కటంటే ఒక్కటి కూడా రాలేదని రవిచంద్ర వివరించారు.మహనీయులు అంబేద్కర్ 125అడుగుల కాంస్య విగ్రహాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా ఆవిష్కరించుకోవడం, సచివాలయాన్ని అద్భుతంగా కట్టించి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టడాన్ని యావత్ దేశం చర్చించుకుంటున్నదని,ప్రజలు మెచ్చుకుంటున్నారని తెలిపారు.ఈ విధంగా సుపరిపాలన అందిస్తున్న కేసీఆర్ వైపు,అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెందిన, చెందుతున్న తెలంగాణ రాష్ట్రం వైపు దేశ ప్రజలంతా చూస్తున్నారని,ఆయన పాలన కోరుకుంటున్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఈ నేపథ్యంలోనే వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు,రైతు సంఘాల నాయకులు,ఇతర పార్టీలకు చెందిన వాళ్లు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరుతున్నారని చెప్పారు.

### వైద్య కళాశాల పనులు త్వరగా

# పూర్తిచేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన మాట్లాడుతూ, వైద్య కళాశాల ను ఈ సంవత్సరం నుండే ప్రారంభించుటకు అనుమతులు వచ్చినట్లు తెలిపారు. 100 సీట్లతో 2023-24 సంవత్సరం వైద్య కళాశాల తరగతులు ప్రారంభం కానున్నట్లు ఆయన అన్నారు. క్లాస్ గదులు, అనాటమి తదితర విభాగాల పనులు ఆయన పరిశీలించారు. బ్యాంకు, పోస్టాఫీసు, నాన్ గెజిటెడ్ అధికారుల కార్యాలయ భవనాలు ఇంకనూ ఖాళీ చేయకపోవడంపై కలెక్టర్ వారిని వెంటనే, ఈరోజునే (బుధవారం నాడే) ఖాళీ చేసి వైద్య కళాశాలకు అప్పగించాలన్నారు. పనుల్లో వేగం పెంచాలని, కూలీల సంఖ్య పెంచాలని ఆయన సూచించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, వైద్యాధికారులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# అద్భుతం-ఆశ్చర్యం-అమోఘం!

(మొదటిపేజీ తరువాయి..)

పూర్తి సమగ్ర సమాచారాన్ని పొంగులేటికి తెలుపటంతో ఆ సందేశాన్ని విన్న పొంగులేటి 'అద్భుతం- అశ్చర్యం అమోఘం" అంటూ ఈ పర్వదినం వెనుక ఇంత విశేషం ఉందా అని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని మమతా హాస్పిటల్ రోడ్డు హార్వెస్ట్ స్కూల్ ఎదురుగా గల ఖాళీ స్థలం లో పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలోని సోదరులందరికీ బుధవారం సాయంత్రం ఇఫ్తార్ ధావత్ ను ఇచ్చారు. సుమారు మూడు వేల మందికి పైగా ముస్లిం సోదరసోదరీమణులు హాజరై ధావత్ ను స్వీకరించారు. తొలుత ముస్లిం మతపెద్దలకు ఖర్జూర తినిపించి రోజాను ముగింపజేశారు. అనంతరం వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారితో జరిగిన చిట్ చాట్‌లో రంజాన్ కు సంబంధించిన పలు ఆసక్తి విషయాలను పొంగులేటి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధావత్‌కు విచ్చేసిన సోదరసోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలను ప్రత్యేకంగా తెలిపి తోఫాను అందించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి తో పాటు ఇల్లందు జెడ్పీ చైర్పర్సన్ కోరం కనకయ్య, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, విజయాబాయి,



నారపోగు వెంకట్, చావా శివరామకృష్ణ, కార్పొరేటర్ దొడ్డా నగేష్, ఇమామ్ భాయ్, మియాభాయ్, ముస్తాఫా, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ బియ్యాన్ని ఏరోజుకు ఆరోజు స్వీకరించాలి

(మొదటిపేజీ తరువాయి..)

సమయం పడుతుంది, ప్రక్రియ ఎలా చేపడుతోంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 64 రైస్ మిల్లులు ఉన్నట్లు, ఇవి రోజువారి 2,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి ఉన్నట్లు తెలిపారు. రోజు కనీసం 2,000 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం భారత ఆహార సంస్థ స్వీకరించాల్సి ఉండగా, స్థలం లేదని 1,200 మెట్రిక్ టన్నులు మాత్రమే తీసుకుంటున్నందున, మిల్లులో నిల్వలు పేరుకుపోయి, ధాన్య సేకరణకు సమస్యలు తలెత్తుతున్నట్లు తెలిపారు. భారత ఆహార సంస్థ కు 75,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్లు ఉన్నట్లు, వీటిలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల సిఎంఆర్ బియ్యం సేకరణకు కేటాయించినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉన్నందున, జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. రఘునాథపాలెం లో 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఎస్ డబ్ల్యూజి గోడౌన్లు ఉన్నట్లు, వాటిని భారత ఆహార సంస్థ లీజుకు తీసుకొని నిల్వకు స్థల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. టోకెన్ల జారీ, లారీల కదలికలు, అన్ లోడింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ఆయన అన్నారు. రహదారిపై వేచియున్న లారీల భద్రతపై చర్యలు తీసుకోవాలని, సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ధాన్య సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా, మిల్లర్ల నుండి సిఎంఆర్ బియ్యం వెంట వెంటనే ఆమోదించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, భారత ఆహార సంస్థ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సోములు, అధికారులు తదితరులు ఉన్నారు.



### ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకానికి

# చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, రిఫైనరీ, నర్సరీ, సీడ్ ఉత్పత్తికి స్థల కేటాయింపుకు కోరినట్లు, కొణిజేర్ల మండలంలో స్థల సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుకూలమైన స్థల విషయమై అధికారులతో చర్చించారు. ప్రక్రియ వేగవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూ య, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కొణి జేర్ల తహసీల్దార్ సైదులు, కలెక్టరేట్ డిటి రంజిత్, గోద్రెజ్ కంపెనీ జిఎం చావా వే వెంకటేశ్వరరావు, డిజిఎం హెచ్ ఆర్ నాగ ప్రవీణ్ పాల్గొన్నారు.



# బీసీ భవన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

**- కలెక్టర్ వీపీ.గౌతమ్ - రూ.2కోట్ల అంచనాతో భవన నిర్మాణ పనులు**



**ఖమ్మం, ఏప్రిల్ 19-కెరటం న్యూస్ :**

బిసి భవన్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ బిసి భవన్ నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ. 2 కోట్ల అంచనాలతో బిసి భవన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. స్లాబ్ పనులు పూర్తి కాగా, ఇటుక పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. భవన నిర్మాణం పూర్తి స్థాయిలో పూర్తి చేయుటకు రూ. 1.30 కోట్ల అదనపు నిధులకు ప్రతిపాదనలు సమర్పించినట్లు ఆయన అన్నారు. పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కలెక్టర్ అన్నారు. అనంతరం బిసి స్టడీ సర్కిల్ సందర్శించి, గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధం అవుతున్న ఉద్యోగార్థులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సమస్యలు ఉన్నాయా, స్టడీ మెటీరియల్ అందినదా, క్లాసులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్ లో వీక్లి పరీక్షల నిర్వహణ చేయాలని, ఇటీవల నిర్వహించిన పరీక్షా పత్రాలను పరిశీలించారు. ఫ్యాకల్టీ పై సంతృప్తిగా ఉన్నారా, ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. లైబ్రరీ లో ఉన్న పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చదివి లక్ష్యం సాధించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తదితరులు ఉన్నారు.

# హిందు, ముస్లిం సోదరుల ఐక్యతను చాటిచెప్పింది కాంగ్రెస్

**అందరి సమానత్వమే కాంగ్రెస్ ప్రధాన ఎజెండా**

**అన్ని పండుగలను గుర్తించింది కాంగ్రెస్**

**ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు**

**జిల్లా, నగర కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్**

**జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు**





ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 19, కెరటం న్యూస్

హిందు, ముస్లిం సోదరుల ఐక్యతను చాటిచెప్పింది కాంగ్రెస్ పార్టీ అని, అందరి సమానత్వమే కాంగ్రెస్ ప్రధాన ఎజెండా అని జిల్లా, నగర కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్ అన్నారు. జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ముందుగా రంజాన్ మాసం సందర్భంగా కార్యాలయంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జగమంతా చల్లగా ఉండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించే విధంగా ఆ అల్లా చల్లగా చూడాలని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. అనంతరం విందు కార్యక్రమాన్ని జిల్లా, నగర అధ్యక్షుడు విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్ మాట్లాడుతూ అన్ని పండుగలను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజలందరు కలిసిమెలిసి ఉండాలని, అందుకు రంజాన్ మాసం ప్రజలందరి ఐక్యతను చాటి చెబుతుందనిఅని అన్నారు. ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజేహిద్ హుస్సేన్, నగర మైనారిటి అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్,నగర సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులుబాణాల లక్ష్మణ్,నగర యస్ టి సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్,జిల్లా నాయకులు తోటకూర రవిశంకర్, మిక్కిలినేని నరేందర్, పెంద్ర అంజయ్య, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు,నగర కాంగ్రెస్ నాయకులు భోజడ్ల సత్యనారాయణ,పూర్ణ,ముజాహిద్దీన్,వాసిం,అబ్దుల్ అహద్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## ఫేక్ డాక్యుమెంట్ల తో స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలి

**విలేకరుల సమావేశంలో బాధితుడు బొల్లి కొమురయ్య**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో బుధవారం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో బాధితుడు బొల్లి కొమురయ్య మాట్లాడుతూ ఖానాపురం హవేలి సర్వే నెంబర్ 318 /అ దస్తావేజు నెంబర్ 5008/2012లో కొనుగోలు చేసిన నా యొక్క ఇంటి స్థలాన్ని వేల్పుల వెంకన్న, బొల్లి రాములు, తొట్టి కొమరయ్య లు భూమిలేని ఫేక్ డాక్యుమెంట్లను తీసుకువచ్చి ఆ యొక్క స్థలాన్ని ఆక్రమించుకున్నందుకు ప్రయత్నం చేస్తుంటే పలుమార్లు పోలీస్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు . మంగళవారం నాడు ఉదయం నేను నా స్థలం దగ్గరికి వెళ్ళగా బొల్లి రాములు , తొట్టి కొమరయ్య , వేల్పుల వెంకన్న మరియు వేల్పుల ఎంకన్న కొడుకులు అతని భార్య నన్ను నా పక్కన వచ్చిన వారిని సంపుటకు ప్రయత్నం చేశారని ఆరోపించారు . నన్ను తీవ్రంగా కొట్టి నా వేలును గాయపరచడంతో అది తెగిపోయింది అన్నారు . నాకు గతంలో నాకు అనుకూలంగా ఇచ్చిన కోర్టు తీర్పులు కూడా ఉన్న మా పై దాడి చేసి మమ్మల్ని చంపుటకు ప్రయత్నించిన వారిపై ఉన్నత అధికారులు తగు చర్య తీసుకుని మాకు న్యాయం చేయగలరని కోరారు . నేను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం చేయించుకుంటున్నాను అని పేర్కొన్నారు . ఈ విలేకరుల సమావేశంలో మాకు తగు న్యాయం చేయాలని ఉన్నత అధికారులను వేడుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో అల్లికా అంజయ్య , బొల్లి కొమరయ్య బందు వెంకటేశ్వర్లు మందా లింగయ్య పాల్గొన్నారు . ఈ ముగ్గురు గతంలో మందా లింగయ్య కు స్థలమును విక్రయించారని ఈ సందర్భంగా తెలిపారు . ఈ స్థలానికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్న దౌర్జన్యం చేస్తున్నారని కావునా వారి నుండి తమ స్థలాన్ని కాపాడాలని వేడుకున్నారు.ద



## మంత్రి పువ్వాడ పుట్టినరోజు సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తలసేమియా బాధితులకు అండగా నిలిచేందుకు రక్తదాన శిబిరాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డోలే లక్ష్మీ ప్రసన్న సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మంత్రి పిఏ చిరుమామిళ్ల రవి కిరణ్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాదే అమృత సతీష్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## చీమలపాడు బాధిత కుటుంబాలకు అండగా ఎంపీ నామా, ఎమ్మెల్యే రాములు నాయక్





**మృతుల కుటుంబాలకు ఎంపీ నామా ప్రకటించిన 2లక్షలు అందజేత**

**మృతుల కుటుంబాలకు ప్రకటించిన 2లక్షలను గతంలోనే అందజేసిన ఎమ్మెల్యే రాములు నాయక్**

కారేపల్లి, కెరటం న్యూస్

చీమలపాడు ఘటనలో మృతి చెందిన చీమలపాడు గ్రామానికి చెందిన అజ్మీర మంగు, మహారాష్ట్ర వలస కూలి సందీప్, గెట్ రెలాకాయలపల్లి కు చెందిన ధరమ్ సోత్ లక్ష్మణ్, స్టేషన్ చీమలపాడుకు చెందిన బాణోత్ రమేష్ ల కుటుంబాలకు ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మరియు ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రకటించిన చెరో 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయంలో భాగంగా మృతుల కుటుంబాలకు గతంలోనే ఎమ్మెల్యే రాములు నాయక్ 2 లక్షలు అందజేశారు. ఖమ్మం జిల్లా ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రకటించిన 2లక్షల రూపాయల ను ఈరోజు బుధవారం న వారికి ఇంటికి వెళ్లి పూర్తి మొత్తం 2లక్షల రూపాయలను బాధిత కుటుంబాలకు లిఎమ్మెల్యే రాములు నాయక్ గారు, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వర్లు, ఎంపీ నామా వ్యక్తిగత సహాయకులు కనకమేడల సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎంపీటీసీ ధరమ్ సోత్ శంకర్, సర్పంచ్ లు బాణోత్ కుమార్, మాలోత్ కిశోర్, కురసం సత్యనారాయణ, బాణోత్ సక్రం, నాయకులు బత్తుల శ్రీనివాస్, అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, ఈదర కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ లు దేగల ఉపేందర్, మర్శకట్ల రోశయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు కల్తీ అరుణ్ కుమార్, బాణోత్ ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఖమ్మం నగరంలోని 44 వ డివిజన్లోని కుల్ఫాయే రాశుద్దిన్ మసీద్,ఆశ్రిన్ ముబషరా మసీద్,మసీద్ – ఏ– తోహిద్ నందు కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవి కిరణ్ అనంతరం 44 వ డివిజన్ నందు ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు (డిన్నర్) కార్యక్రమాన్ని ప్రారంభించారు.

: 26 వ డివిజన్ గంజి షహీద్ మసీద్ నందు నగర మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ,డిసిసిబి డైరెక్టర్ పునుకొల్లు రాంబ్రహ్మం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు జానీ,అబ్బాస్,అసిఫ్,మోయిన్, ప్రచార కార్యదర్శి షకీనా,డివిజన్ నాయకులు,మసీద్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ బిల్లులపై అసత్య ప్రచారం సరికాదు

- ఆ లెటర్ హెడ్, ఆ బిల్లులు మావికావు
- ఆ డాక్టరు మా ఆసుపత్రిలో పనిచేయడంలేదు
- తప్పుడు బిల్లులు సృష్టించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో శ్రీ వినాయక ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పసుమర్తి లక్ష్మణరావు



**ఖమ్మం, ఏప్రిల్ 19, కెరటం న్యూస్**

సీఎంరిలీఫ్ ఫండ్ బిల్లులపై జరుగుతున్న అసత్య ప్రచారం సరైంది కాదని, మా ఆసుపత్రి పేరుతో తప్పుడు లెటర్ హెడ్ సృష్టించి బిల్లులు తయారు చేయడం, దానికి సంబంధించిన సంబంధిత డాక్టర్ కు మా ఆసుపత్రితో సంబంధంలేదని శ్రీ వినాయక ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పసుమర్తి లక్ష్మణరావు అన్నారు. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులు తమ ఆసుపత్రి పేరుతో ఇచ్చినట్లు, గత కొంతకాలంగా ప్రచారం జరుగుతుందని దీనిపై సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు మా ఆసుపత్రిలో విచారణ జరిపారని తెలిపారు. వాస్తవంగా మా ఆస్పత్రి శ్రీ వినాయక పేరుతో బిల్లులు ఇవ్వలేదని, సంబంధిత డాక్టర్ మా ఆసుపత్రిలో పనిచేయడంలేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు శ్రీ వినాయక ఆసుపత్రి పేరు ప్రతిష్టలను దెబ్బతీసేందుకు, మా ఆసుపత్రి లెటర్ హెడ్ పేరుతో తప్పుడు బిల్లులు సృష్టించి అక్రమార్గంలో సీఎంఆర్ఎఫ్ బిల్లులు పొందేందుకు ప్రయత్నించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. విచారణకు వచ్చిన అధికారులకు అన్ని వివరాలు సమర్పించామని, ఆ బిల్లులకు మా ఆసుపత్రికి ఎటువంటి సంబంధం లేదన్నారు. సంబంధిత పేషెంట్ కూడా మా ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేదని వివరించారు. ఆ లెటర్ హెడ్ లో డాక్టర్ రిజిస్ట్రేషన్ నెంబర్, స్టాంపులు, సంతకాలు మావి కావని అటువంటి వాటికి మా ఆసుపత్రికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మాపై అభియోగాలు మోపిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా అధికారులను వేడుకున్నారు. జరిగిన పరిణామాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. మా ఆస్పత్రి బిల్లులు పారదర్శకంగా ఉంటాయని ఎటువంటి అవకతవకలకు తావులేదని తెలిపారు. కావాలనే ఆసుపత్రి ప్రతిష్టను దెబ్బతీసే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో రవి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి

**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

రైతుల మేలు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బోదులబండ, పైనంపల్లి, నాచేపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఏఎంసి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యాసంగి పంట పెట్టుబడులు, పంట దిగుబడులు తదితరుల వివరాలను రైతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతును రాజు చేసేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ఏడాదికి ఎకరానికి 10000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టులు, రిజర్వాయర్ల, చెరవుల ఆధునికరణ పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు





దుస్తులను పంపిణీ చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఏడిఏ విజయచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సొసైటీ చైర్మన్లు నాగుబండి శ్రీనివాసరావు, అనంతు కాశయ్య, తన్నీరు సత్యనారాయణ, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, సీఈఓ లు నాగేశ్వరరావు, జగదీష్, కోటయ్య, టిఆర్ఎస్ నాయకులు నంబూరి సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, శాఖమూరి సతీష్, కొర్లకుంట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విఓఏలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న ప్రభుత్వం

## : మండల అధ్యక్షులు పర్సా చిలకమ్మ

**కెరటం న్యూస్ ఏప్రిల్ 19 దుమ్ముగూడెం :**

ఐకెపిలో పనిచేస్తున్న వివోఏలతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తూ వారికి కనీస వేతనం అమలు చేయడం లేదని సిఐటియు దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొరసా చిలకమ్మ అన్నారు సిఐటియు అనుబంధ వివో ఏల నిరవధిక సమ్మె బుధవారం కి మూడో రోజుకు చేరుకోగా సమ్మె శిబిరంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివో ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించి సమ్మె విరమింపచేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ వస్తే కార్మికుల బతుకులు మారుతాయి అనుకుంటే బంగారు తెలంగాణలో కూడా కార్మికులకు కనీస వేతనం అమలు కాక ఆకలి కేకలు పస్తులతో గడిపే కుటుంబాలు కనిపిస్తున్నాయని అన్నారు వివో ఏలకు లకు 10లక్షల సాధారణ బీమా వర్తింప చేయాలి అని ఎస్ హెచ్ జి అనులైన్ పనులు రద్దు చేయాల ని సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలి ని వివో



ఏలపై మహిళా సంఘం ల ఒత్తిడి ఎక్కువ ఉన్నందున స్వయం సహాయక గ్రూపులకు వి ఎల్ ఆర్ మరియు అభయ హస్తం డబ్బులు వాపస్ ఇవ్వాలి అని ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో వివో ఏల ల మండల కార్యదర్శి కె నాగరాజు గుట్టయ్యా కుమారి జె లత కృషవేణి దుర్గా వెంకటేష్ లక్ష్మి కిషన్ రాజేష్ రాజేశ్వరి రమాదేవి మని రాజు నరేంద్ర జి అరుణ వెంకటలక్ష్మి పాపమ్మ కమల మంగవేణి తదితరులు పాల్గొన్నారు



# పులిపాటి నరసింహారావుకు ఘన నివాళులు

## డాక్టర్ పులిపాటి ప్రసాద్ కు పరామర్శ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం నగర మేయర్ పునుకోల్లు నీరజ, సుడా ఛైర్మెన్ బచ్చువిజయ్ కుమార్, మంత్రిగారి పి.ఏ. చిరుమామిళ్ళ రవికిరణ్. పులిపాటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ పులిపాటి ప్రసాద్ తండ్రి పులిపాటి నరసింహారావు అకాల మరణం బాధాకరమని ఖమ్మం నగర మేయర్ పునుకోల్లు నీరజ, సుడా ఛైర్మెన్ బచ్చువిజయ్ కుమార్, మంత్రి గారి పి.ఏ. చిరుమామిళ్ళ రవికిరణ్అన్నారు. లిబుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పులిపాటి ప్రసాద్ నివాసంలో కీర్తిశేషులు పులిపాటి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు ఆత్మకు శాంతి చేకూరాలని వారు భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం పులిపాటి ప్రసాద్ ని పరామర్శించి సానుభూతి వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెర పరమేష్ కు ఓయూ డాక్టరేట్

**ఖమ్మం టెక్నాలజీ, కెరటం న్యూస్**



కూసుమంచి మండల పరిధిలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కిన్నెర పరమేష్ కి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. పరమేష్ చరిత్ర విభాగంలో యూజీస, ఎన్ ఈ టీ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కు ఎంపిక అయి ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు పర్యవేక్షణలో "ఖమ్మం జిల్లాలో కోయ తెగ వారి సాంఘిక-ఆర్థిక పరిస్థితులు" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఆయనను పలువురు అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు. తన పరిశోధనకు మార్గదర్శకులైన ప్రొఫెసర్ అర్జున్ రావు గారికి పరమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపిపై కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు అర్థరహితం

**కెరటం న్యూస్ ఏప్రిల్ 19 దుమ్ముగూడెం :**

భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన ప్రజా పోరు బాటలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు భారతీయ జనతా పార్టీపై చేసిన విమర్శలు వ్యాఖ్యలు అర్థరహితమని దళిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి వెంకట్రాజు అన్నారు ఆ సంఘం సమావేశం బుధవారం రేగుబల్లి గ్రామంలో కొమరయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీపై లేనిపోని నిందలు వేసి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు దేశానికి స్వాతంత్రం రాకముందు నుండి విదేశీయత వద్దు స్వదేశీయత ముద్దు అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ భారతీయతను కాపాడుతుందని నేడు కమ్యూనిస్టులు విదేశీయులతో చేతులు కలిపి స్వదేశాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా కమ్యూనిస్టులు ఓటు బ్యాంకు రాజకీయాలు మానాలని లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు ఈ సమావేశంలో సుబ్బరాజు రమణ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాలతో

# ఆర్థిక సాయం అందజేత



**చీమలపాడు మృతుల కుటుంబాలకు రూ.8 లక్షల ఆర్థిక సాయం**

**మృతుల ఇళ్ల వద్దకు వెళ్లి బాధిత కుటుంబాలకు సాయం పంపిణీ**

**ఎమ్మెల్యే రాములు నాయక్, నల్లమల , స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేత**

**ఖమ్మం, ఏప్రిల్ 19, కెరటం న్యూస్**

చీమలపాడు దుర్ఘటనలో నలుగురు మృతి చెందడంతో చలించిపోయిన బిఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుఆదేశాల మేరకు బుధవారం మృతుల కుటుంబాలకు సొంత నిధుల నుంచి ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షలు చొప్పున మొత్తం రూ.8 లక్షల ఆర్థిక సాయాన్ని మృతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. వైరాఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ,రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ, స్థానిక పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు పంపిన తన సందేశంలో బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. చీమలపాడు ఘటనలో అశువులు బాసిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండి, ఆదుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ తన కళ్ళ ముందు జరిగిన ఘటనతో చలించిపోయిన నామ నాగేశ్వరరావు బాధిత కుటుంబాల వారు బజారున పడకుండా, ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని సొంతంగా ఈ ఆర్థిక సాయం అందించారని తెలిపారు. గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారని చెప్పారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చీమలపాడు ఘటనతో ఎంపీ నామ నాగేశ్వరరావు ఎంతో చలించిపోయారని అన్నారు. అందుకే ఆయన సొంత నిధులతో చనిపోయిన వారికి ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించడం జరిగిందని చెప్పారు. గాయ పడ్డవారికి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో నామ నాగేశ్వరరావు దగ్గరుండి వైద్యం సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చీమలపాడు లో వలస కార్మికుడు, మృతుడు సందీప్ భార్య మమతకు రూ.2 లక్షలు , అదే గ్రామంలో మృతుడు అజ్మీరా మంగు భార్య లలితకు రూ.2 లక్షలు, గేట్ రేలకాయలపల్లి లో మృతుడు ధరంసోత్ లక్ష్మణ్ భార్య సరోజ కు రూ.2 లక్షలు, స్టేషన్ చీమలపాడు లో మృతుడు బాణోత్ రమేష్ భార్య జ్యోతి కి రూ.2 లక్షల చొప్పున కుటుంబ సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో బాధితులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో కారేపల్లి ఎంపీపీ మాలోత్ శకుంతల, పార్టీ కారేపల్లి, వైరా మండలాల అధ్యక్షులు ఉమాశంకర్, బాణాల వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాసరావు, చీమలపాడు, గేట్ రేలకాయలపల్లి సర్పంచ్ లు కిషోర్ , బాణోత్ సక్రమ్ నాయక్, ఎంపిటిసి ధరంసోత్ శంకర్, దిశ కమిటీ సభ్యులు బాణోత్ కుమార్, నాయకులు మోరంపూడి ప్రసాద్, డేగల ఉపేందర్, అడపా పుల్లారావు, ఎర్రబెల్లి రఘు, అడ్డగోడ ఐలయ్య, అజ్మీరా వీరన్న, తోటకూర రాంబాబు,ఈదర కోటయ్య, కే. అరుణ్ కుమార్, రాంకిశోర్ తో పాటు నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ పాల్గొన్నారు.





# గుండెపోటుకు తీసుకోవలసిన ప్రాథమిక చర్యలపై శిక్షణ

**కెరటం న్యూస్ ఏప్రిల్ 19 దుమ్ముగూడెం :**

ఇటీవల కాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు రావడం దీనిపై ప్రజలకు సరైన అవగాహన లేక ప్రాథమిక చర్యలు చేపట్టక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పిస్తూ%శీ%ది ఇందులో భాగంగా దుమ్ముగూడెం పర్ణశాల నరసాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ పుల్లారెడ్డి డాక్టర్ రేణుక రెడ్డి డాక్టర్ నిశాంత్ రావు ల ఆధ్వర్యంలో గుండెపోటు వస్తే తీసుకోవలసిన ప్రాథమిక చర్యలు సి పి ఆర్ ( కార్డియా ఫల్మనరి రిససీటేషన్) పై గ్రామపంచాయతీ కార్యదర్శులకు గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆకస్మిక గుండెపోటు గురించి



వివరించారు సిపిఆర్ ఎలా చేయాలన్న దానిపై డాక్టర్ నిశాంత రావు వివరించడంతో పాటు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రత్యక్షంగా సిపిఆర్ చేయించి చూపించారు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యూని జేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ పర్యవేక్షించగా ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి ఎంపీ ఓ సి ఆర్ పి ఎఫ్ డి.ఎస్.పి ముత్యాలరావు సిఐ దోమల రమేష్ ఎస్ ఐ లు రవికుమార్ కేశవరావు గ్రామపంచాయతీ కార్యద ర్శులు వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని దీక్ష చేపట్టిన ఆదివాసి కుటుంబం

**కెరటం న్యూస్ ఏప్రిల్ 19 దుమ్ముగూడెం :**

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం పేరుతో తాతల తండ్రుల కాలం నుండి వ్యవస మా భూమిని ప్రభుత్వం భూ సేకరణలో తీసుకోగా ఈ భూమికి సంబంధించిన నష్టపరిహారం మాత్రం సర్వే అధికారులు స్థానిక కొందరు రెవెన్యూ అధికా రులు కుమ్మక్కై ఈ భూమికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తికి నష్టపరిహారం ముట్ట చెప్పారని ప్రాజెక్టు నిర్మాణంలో కోల్పో తున్న భూమికి అసలు యజమానునైనా మాకు పరిహారం చెల్లిం చాలని పర్ణశాల గ్రామపంచాయతీ పెరాయిగూడెం గ్రామానికి చెందిన వాగే చలపతి అనే ఆదివాసి గిరిజనుడు తన కుటుంబ సభ్యులతో కరకట్ట నిర్మాణంలో కోల్పోతున్న భూమి వద్ద గుడిసె వేసి బుధవారం దీక్ష చేపట్టారు నాకు చెందాల్సిన నసపరిహారం డబ్బులు 45 లక్షల రూపాయలు అమాయక గిరిజనులమైన మా కుటుంబాన్ని మోసం చేసి పి రాయి గూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కాజేశాడని గత సంవత్సరం నర కాలం నుండి అధికారులకు దరఖాస్తులు పెడుతూ కాళ్లు అరిగేలా తిరిగినా తనకు న్యాయం జరగలేదని అన్నారు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన మేరకు స్థానిక అధికారులు మూడు సార్లు ప్రాజెక్టులో పోతున్న నా భూమిని పరిశీలించి ఏ గట్టు రైతుల వాంగ్మూలం కూడా తీసుకొని ఇంతవరకు నాకు న్యా యం చేయట్లేదని బాధ్యత రైతు చలపతి వాపోయాడు జిల్లా కలె క్టర్ వద్దకి వెళ్లిన న్యాయం జరగకపోతే ఇంకా ఎవరికి చెప్పు కోవాలని ఆవేదన వ్యక్తం చేశాడు ఇదంతా చూస్తుంటే భారీ స్థాయిలో కొందరి అధికారులకు ముడుపులు అందినట్లు అను మానం కలుగుతుందని ఇప్పటికైనా అధికారులు ఈ వ్యవ హారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నా కుటుంబానికి చెందాల్సిన నష్టపరిహారం డబ్బులు కాజేసిన వ్యక్తి నుండి తిరిగి ఇప్పించి తనకు న్యాయం చేయాలని లేదంటే కుటుంబానికి పురుగులు మందే శరణ్యమని తెలిపారు ఈ దీక్ష శిబిరంలో బాధిత రైతు వాగే చలపతి తో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజా పోరుయాత్రకు అపూర్వ స్వాగతం



**కెరటం న్యూస్ నేలకొండపల్లి 19**

బిజెపికి హటావో దేశ్ కి బచావో నినాదంతో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆద్వర్యంలో చేపట్టిన ప్రజా పోరుయాత్రకు నేలకొండపల్లి ప్రజలు బుధవారం అపూర్వ స్వాగతం పలికారు. నేలకొండపల్లి మండలంలోని అనాసాగరం, సదాశివపురం, పాతకోత్తూరు, బైరవునిపల్లి, తిరుమలాపురం, కోత్తకోత్తూరు, నేలకొండపల్లి, తదితరు గ్రామాల్లో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద, కార్పొరేట్ విధానాలతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజా సంపదను కొల్లగొడుతుందని విమర్శించారు. రానున్న కాలంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను ఎండగట్టేందుకు అభ్యుదయ, ప్రజాస్వామిక వాదులు, లౌకిక శక్తులు ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యాదర్శి పోటు ప్రసాద్, కొండపర్తి గోవిందరావు, కర్నాటి భానుప్రసాద్, మారిశెట్టి వెంకటేశ్వరరావు, కనకబండి శీతరాములు, బాగం నరసింహారావు, రాయల మాధవరావు, మాలోతు అయోధ్య, చెన్నబోయిన మల్లయ్య, కాశబోయిన అయోధ్య పాల్గొన్నారు.